


ఏలూరు కమిషనర్‌గా బాలస్వామి



ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి ఈ నెల తొమ్మిదో తేదీ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం బాలస్వామి తాడేపల్లిగూడెం కమిషనర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు మున్సిపాల్టీల్లో కమిషనర్‌గా పని చేశారు. ఇటీవల వరకు కమిషనర్‌గా పనిచేసిన షేక్ షాహిద్ సెలవుపై వెళ్లడంతో ప్రస్తుతం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



సై.. సై.. నై.. నై..!



కోడిపందేలకు పందెంరాయుళ్లు సిద్ధం
కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉన్నతాధికారుల హెచ్చరికలు
ఇదంతా మామూలే అంటున్న పందెంరాయుళ్లు
గతేడాది ఉమ్మడి జిల్లాలో 400కు పైగా బరుల్లో పందేల జోరు
ఈ ఏడాదైనా కోర్టు ఆదేశాలను అమలు చేస్తారా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా చర్యలుండాలి. పందేలు నిర్వహించేవారితోపాటు పాల్గొనే వారిపైనా కఠిన చర్యలు తప్పవు. ఆర్‌డిఒ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేస్తాం' అంటూ ఇటీవల ఉన్నతాధికారులు హెచ్చరికలు చేశారు. ఇవన్నీ తమకు మామూలే అంటూ పందెంరాయుళ్లు కొట్టిపారేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఒక్కటే. ప్రతియేటా కోడి పందేలను అడ్డుకుంటామంటూ జిల్లా కలెక్టర్, ఎస్‌పి నుంచి డివిజన్, మండల స్థాయి అధికారుల వరకూ ప్రకటనలు గుప్పించడం మినహా అడ్డుకట్ట వేసిన పరిస్థితి లేకపోవడమే. కోడిపందేలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు పెద్దఎత్తున ప్రచారం చేయడం, బరులు ధ్వంసం చేస్తున్నట్లు హడావుడి చేయడం మినహా పందేలకు పండుగ మూడు రోజులు అడ్డుకట్ట పడిన పరిస్థితి ఇప్పటి వరకూ లేదు. కోడిపందేలను నిరోధించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ దాన్ని అమలు చేసిన దాఖలాల్లేవనే చెప్పాలి. గతేడాది పండుగ మూడు రోజులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 400కుపైగా బరుల్లో యథేచ్ఛగా కోడిపందేలు సాగాయి. అన్ని ప్రసార మాధ్యమాల్లోనూ ఇవి ప్రచురితం కావడంతోపాటు ప్రసారమయ్యాయి. పలుచోట్ల ఎంఎల్‌ఎలే కోడిపందేలను ప్రారంభించడం గమనార్హం. ఇదంతా బహిరంగంగానే సాగినా పండుగ మూడు రోజులూ ఏఒక్క అధికారీ అటువైపు చూసిన దాఖలాలు లేవు. కోడి పందేలను అడ్డుకున్నదీ లేదు.

జాతరను తలపిస్తున్న బరులు

పండుగ మూడు రోజులు కోడిపందేల వద్ద జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు అన్నీఇన్నీ కావు. గుండాట, మూడు ముక్కలాట, మద్యం అమ్మకాలు ఇలా అనేక చట్టవ్యతిరేక చర్యలు సాగుతున్నాయి. గతేడాది కోడిపందేల ముసుగులో దాదాపు జిల్లాలో రూ.200 కోట్లకుపైగా పందేల రూపంలో చేతులు మారినట్లు అంచనా. ప్రధాన రహదారుల పక్కనే పందేల జోరు సాగింది. బరుల ప్రాంతాలన్నీ జాతరను తలపించాయి. కిలోమీటర్ల మేర కారులు, మోటార్ సైకిళ్లు బారులు తీరాయి. రాత్రీ పగలు తేడా లేకుండా ఫ్లడ్‌లైట్ల వెలుగులో కోడిపందేలు సాగాయి. అయినప్పటికీ మండల కమిటీలుగాని, డివిజన్, జిల్లా అధికారులుగాని అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. ప్రస్తుతం అధికారులు చేస్తున్న హెచ్చరికలు సైతం అదేకోవకు చెందినవే అన్నట్లు పందెంరాయుళ్లు మాట్లాడుతున్నారు. పందేలకు ఆకర్షితులై ప్రతియేటా అనేక మంది సామాన్య ప్రజానీకం తమ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. పొలాలకు పెట్టుబడి కోసం తెచ్చిన సొమ్ము, ఇంట్లో పండుగ ఖర్చుల కోసం దాచుకున్న డబ్బు, బంగారం తాకట్టు పెట్టి మరీ పందేల్లో పోగొట్టుకుంటున్నారు. పందేలను అడ్డుకోవాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఇస్తున్న అనధికార ఆదేశాలతో జిల్లాలో పండుగ మూడు రోజులు యథేచ్ఛగా కోడిపందేలు సాగిపోతున్నాయి. దీంతో ఈసారీ ప్రకటనలకే పరిమితమవుతారా..కోడి పందేలను అడ్డుకుంటారా అనే చర్చ జనాల్లో పెద్దఎత్తున సాగుతోంది.

పందేల ఏర్పాట్లకు రెఢీ

కోడి పందేల ఏర్పాట్లకు సంబంధించిన నిర్వాహకులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాలకు చెందిన పందెంరాయుళ్లకు ఆహ్వానాలు వెళ్లిపోయాయి. పట్టణాల్లో హోటల్ రూములను ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. ఎక్కడ పందేలు నిర్వహించాలో స్థల ఎంపికలు కూడా జరిగిపోయాయి. మామూళ్లు ఎవరికి ఎంతివ్వాలో నిర్ణయాలు జరిగిపోయినట్లు చెబుతున్నారు. పందెం పుంజులకు పెద్దఎత్తున తర్ఫీదు ఇస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే పందేలకు ఎటువంటి ఆటంకమూ ఉండదని పందెంరాయుళ్లు ఎంత ధీమాగా ఉన్నారో వేరే చెప్పనక్కర్లేదు. అధికారులు ప్రకటనలకు, హెచ్చరికలకు పరిమితం కాకుండా చేతల్లో పందేలను అడ్డుకుని చూపించాలని జనం కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆ పండుగ మూడు రోజులు ఏం జరుగుతుందో మరికొద్ది వేచిచూడాల్సిందే.

ప్రేమోన్మాది పైశాచికం

ఇంటికెళ్లి యువతిపై, అడ్డుకోబోయిన తల్లి, సోదరిపైనా చాకుతో దాడి
తీవ్ర గాయాలపాలైన ముగ్గురిని ఏలూరు తరలింపు
నిందితుడు కళ్యాణ్ కుమార్ అరెస్టు
బాధితులకు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పరామర్శ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రేమోన్మాదులు పెట్రేగిపోతున్నారు.. ప్రేమించకుంటే చంపడానికి కూడా వెనుకాడటం లేదు.. తనను ప్రేమించలేదని యువతిపై దాడిచేయడమే గాక అడ్డొచ్చిన ఆమె తల్లి, చెల్లిపైనా దాడి చేశాడు ఆ ఉన్మాది. ఈ ఘటన తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.



నిందితుడు కళ్యాణ్‌కుమార్



గాయపడిన మాణిక్యం

దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కొండ్రుప్రోలుకు చెందిన బుడిగిన వెంకటేష్ (ఏడుకొండలు), భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు జాన్‌ఏసు, కుమార్తెలు మాణిక్యం, వెంకటలక్ష్మి ఉన్నారు. వెంకటేష్ తనకున్న రెండెకరాల భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అయితే మాణిక్యం తాడేపల్లిగూడెంలోని ఓ ప్రయివేటు కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటోంది. అదే గ్రామానికి చెందిన రాజులపాటి కొండలరావు కుమారుడు రాజులపాటి కళ్యాణ్ కుమార్ (27) రాడ్డు బెండింగ్ పని చేస్తుంటాడు. అతను తరచూ మాణిక్యాన్ని వెంబడిస్తూ తనను ప్రేమించమని వేధించేవాడు. ఈ విషయాన్ని మాణిక్యం తండ్రి వెంకటేష్‌కు తెలిపింది. దీంతో వెంకటేష్ కళ్యాణ్‌కుమార్‌కు ఫోన్ చేసి మందలించాడు. ఈ నేపథ్యంలో కళ్యాణ్‌కుమార్ మాణిక్యంపై కక్ష పెంచుకొని వెంకటేష్‌కు చెందిన గడ్డివామిని తగలబెట్టాడు. దీంతో కొన్ని రోజులుగా పొలం వద్దే వెంకటేష్ తన కుమారుడు జాన్‌తో కలిసి పడుకుంటున్నాడు. ఇదే అదునుగా చేసుకుని గురువారం రాత్రి 12:30 గంటలకు కళ్యాణ్ మాణిక్యం ఇంటి పక్కనే ఉన్న బుర్రే వెంకట్రావు డాబాపై నుంచి మాణిక్యం ఇంట్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో కరెంటు సరఫరా ఆపేసి సీసీ కెమెరాలను ధ్వంసం చేశాడు. కరెంటు పోవడం, మాణిక్యం కుటుంబానికి తోడుగా పడుకున్న అదే గ్రామానికి చెందిన భయ్యే దేశమ్మ కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వచ్చింది. ఆమెకు తోడుగా మాణిక్యం, తల్లి, సోదరి బయటకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా కళ్యాణ్ చాకుతో మాణిక్యంపై దాడి చేశాడు. ఆమె కేకలు వేయడంతో వెంటనే వచ్చి అడ్డుకున్న మాణిక్యం తల్లి, చెల్లిని కూడా కళ్యాణ్ గాయపర్చాడు. వారు గట్టిగా అరవడంతో నిందితుడు పరారయ్యాడు. స్థానికులు తీవ్ర గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

నిందితుడు అరెస్టు

కొండ్రుప్రోలులో మాణిక్యంపై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడు రాజులపాటి కళ్యాణ్‌కుమార్‌ను శుక్రవారం సాయంత్రం రూరల్ పోలీసులు ఎల్.అగ్రహారం సమీపంలో అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ తెలిపారు. దర్యాప్తు అనంతరం నిందితుడిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి
ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పరామర్శ

ఏలూరు: తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో ప్రేమోన్మాది దాడి దురదృష్టకరమని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని వాసిరెడ్డి పద్మ పరామర్శించారు. తన ప్రేమను అంగీకరించలేదనే అక్కసుతో మాణిక్యంతోపాటు, ఆమె తల్లి, సోదరిపై విచక్షణారహితంగా అదే గ్రామానికి చెందిన గాజులపాటి కళ్యాణ్ దాడి చేయడాన్ని పద్మ ఖండించారు. దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. ఈ విషయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పితో ఫోన్లో మాట్లాడారు. అతనిపై హత్యాయత్నం కింద కేసు పెట్టడంతోపాటు రౌడీషీట్ కూడా తెరవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, మహిళా కమిషన్ అండగా ఉంటుందన్నారు. యువతి దవడ, మెడ తదితర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయని, బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ప్రేమపేరుతో యువతలను ఎవరైనా వేధించినా దిశా యాప్, మహిళా పోలీసులు, వాలంటీర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట మహిళా కమీషన్ సభ్యురాలు బూసి వినీత, ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఏలూరు డిఎస్‌పి పైడేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, ఎస్ఐలు ఎన్.శ్రీనివాసరావు ఉన్నారు.



బాధితురాలిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

ఫారెస్ట్ రేంజర్‌పై చర్యలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజర్ కడలి శ్రీవాణిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ 2021లో లక్ష్మడుగూడెం పంచాయతీ బూసరాజుపల్లి గ్రామానికి చెందిన తొమ్మిది గిరిజన కుటుంబాలకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. గిరిజనులు తమకు ఇచ్చిన పట్టా భూముల్లోకి వ్యవసాయ సాగు చేయకుండా జంగారెడ్డిగూడెం రేంజర్ శ్రీవాణి అడ్డ పడుతున్నారన్నారు. ఈ భూముల్లో వ్యవసాయం చేసేందుకొస్తే మీపై కేసులు నమోదు చేస్తామని గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ, ఐటిడిఎ పిఒకు ఫిర్యాదు చేసినా శ్రీవాణి తీరు మారలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే శ్రీవాణిపై తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీవాణి వేధింపులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరరావు, గిరిజనులు మడకం శారద, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తామా ముత్యాలమ్మ, సిఐటియు నాయకులు నాగమణి, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో నినదిస్తున్న గిరిజనులు, నేతలు

జిఒ నెం.1ని రద్దు కోరుతూ ప్రతుల దహనం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెం.1ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం ఆ జిఒ ప్రతులను దహనం చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే జిఒ నెం.1ని తీసుకొచ్చిందన్నారు. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమన్నారు.ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కుల కోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అణచివేస్తుందన్నారు. ముందస్తు అరెస్టులతో సభలకు, ర్యాలీలకు అనుమతినివ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన పట్టణాల్లో సభలు జరుపుకోడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ జిఒ రద్దు కోసం సాగే పోరులో ప్రజాతంత్రవాదులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.రామకృష్ణ, గుడెల్లి వెంకట్రావు, పసల సూర్యారావు, జి.సూర్యకిరణ్, ఎస్‌కె.సుభాషిని, అందుగుల ప్రభాకరరావు, పి.దుర్గారావు పాల్గొన్నారు.



ప్రతులు దహనం చేసిన నిరసన తెలుపుతున్న నేతలు

భారాలు ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం

సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై వేలకోట్ల భారాలు మోపుతున్నారని, వాటిని ఆపకపోతే జిల్లాలో మరో విద్యుత్ ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారాలపై వినియోగదారులు ప్రశ్నించాలని, ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాలు ముందుకొచ్చి పోరాడాలని కోరారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండా మీటర్లు కొనుగోలు చేయరాదని, అయినా ఏకపక్షంగా కొనుగోలు చేశారని తెలిపారు. ట్రూఅప్ ఛార్జీలు అనేవి అసమంజసమైనవని, ఆ పేరుతో వేల కోట్లు వసూలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే రాష్ట్రంలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని, దీనిపై వినియోగదారులు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి జగన్ మాట తప్పారని పేర్కొన్నారు. విద్యుత్ సంస్కరణలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తోందని, వైసిపి కూడా తూచ తప్పకుండా అమలు చేస్తోందని విమర్శించారు. విద్యుత్ రంగంలో కార్పొరేట్ అవినీతికి జరుగుతోందని, 7000 మెగావాట్ల కోసం అదానీ కంపెనీలో సెకీ ద్వారా అడ్డగోలు ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రభుత్వం ఇదే పద్ధతిలో ముందుకెళ్తే 2000వ సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం మాదిరే మరో పోరాటం జరుగుతుందని హెచ్చరించారు.

విద్యాభివృద్ధికి సిఎం జగన్ పెద్దపీట

ఎంఎల్ఎ తెల్లం బాలరాజు

ప్రజాశక్తి - టి.నర్సాపురం

విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 529 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం నాడు-నేడు చేపట్టి పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాలసూర్యనారాయణరాజు, ఎంపిపి దారబోయిన లక్ష్మి, వైస్ ఎంపిపి దివ్యభారతి, సర్పంచి జి.సునంద, ఎంఇఒ టి.రామ్మూర్తి, సొసైటీ ఛైర్‌పర్సన్ దేవరపల్లి ముత్తయ్య, హెచ్‌ఎం.నరసమాంబ, దాసరి రాంబాబు పాల్గొన్నారు.

అన్నే ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎపి వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు

భూపోరాట యోధుడు అన్నే వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు రైతు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కృషి చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి అన్నారు. అన్నే వెంకటేశ్వరరావు 20వ వర్ధంతి సభ ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహరావు అధ్యక్షతన శుక్రవారం స్థానిక ఉద్దరాజు రామం భవనంలో జరిగింది. తొలుత అన్నే వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథి కెఎస్.లక్ష్మణరావు లౌకికవాదం- నేటి సవాళ్లు అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మాట్లాడుతూ కార్పొరేట్ విధానాల మాటున దేశ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి మాట్లాడుతూ అన్నే నిరంతరం పేదలకు భూపంపిణీ జరగాలని తపించారన్నారు. కొల్లేరులో పేదల కోసం పని చేశారని, అదే సమయంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం ఉద్యమించారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలతోపాటు ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నే విజ్ఞాన కేంద్రం వార్షికోత్సవం సందర్భంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హేలాపురి బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుత్తికొండ కష్ణారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ, సిఐటియు నాయకులు బి.సోమయ్య, పి.కిషోర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రముఖులు, నేతలు

ఆటల పోటీల నిర్వహణ అభినందనీయం : ఎంఎల్ఎ

మండవల్లి: సంక్రాంతి పండుగ సందర్భంగా యువత పక్కదారి పట్టకుండా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. గన్నవరంలో వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆటల ద్వారా శారీరకదారుఢ్యం, మానసికోల్లాసం పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీరామదుర్గాప్రసాద్, వైసిపి మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, నేత చేపల వీర్రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బేతపూడి ఏసేబురాజు, సర్పంచి మెండ ఝాన్సీ, సిఐ నాయుడు, ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సహాయ రక్షణ కౌన్సిల్ ప్రారంభం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్

ప్రజాశక్తి - ఏలూరు

న్యాయ సహాయ రక్షణ కౌన్సిల్‌ను రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సహాయ రక్షణ కౌన్సిల్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలకు న్యాయసహాయాన్ని త్వరితగతిన అందించే ఉద్దేశంతో ఈ వ్యవస్థను ప్రారంభించామన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా ముగ్గురు న్యాయవాదులను నియమించినట్లు తెలిపారు. ఈ ముగ్గురు సెషన్స్, క్రిమినల్ కేసుల్లో అర్హులైన ముద్దాయిలకు అవసరమైన ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పివిఎన్.మునేశ్వరరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా బి.రామ్మోహన్‌రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా టి.మధును నియమించినట్లు వివరించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి పి.మంగాకుమారి, రెండో అదనపు జిల్లా జడ్జి ఎస్.ఉమాసునంద, ఎనిమిదో అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్‌కుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



కౌన్సిల్‌ను ప్రారంభిస్తున్న పురుషోత్తమకుమార్

ఎస్ఆర్ పోలిశెట్టి కృషి అమోఘం

ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - ఏలూరు

యుటిఎఫ్ వ్యవస్థాపకులు ఎస్ఆర్.పోలిశెట్టి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ కొనియాడారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ఆర్.పోలిశెట్టి 22వ వర్ధంతి సభ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫా ఆలీ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగింది. ముఖ్యఅతిథి సాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థపై సాగుతున్న దాడిని అడ్డుకోవాలన్నారు. జిఒ 117 పేరుతో 36 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను సర్‌ప్లస్‌గా చూపి రద్దు చేయాలని ప్రభుత్వం యోచించడం శోచనీయమన్నారు. ఇప్పటికే 25 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉండగా వాటిని భర్తీ చేయకుండా మరో 36 వేల పోస్టులు సర్‌ప్లస్‌గా చూపడం వల్ల వేలాది పాఠశాలలు మూతపడనున్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు పోరుబాట పట్టాలని, అదే ఎస్ఆర్.పోలిశెట్టికి అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు బి.సుభాషిణి, జిల్లా కార్యదర్శి సుభాషిణి, జిల్లా నాయకులు టి.ఎడ్వర్డ్, పివి.రంగమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రముఖులు, నేతలు

10 నుంచి ఆటలపోటీలు

ప్రజాశక్తి - ఏలూరు

సంక్రాంతి యువజన ఉత్సవాలు పేరుతో భారత ప్రజాతంత్ర యుజన సమాఖ్య(డివైఎఫ్ఐ), ఐద్వా, ఎస్ఎఫ్ఐ తదితర ప్రజా సంఘాలను కలుపుకొని ఈ నెల పదో తేదీ నుంచి 16వ తేదీ వరకు ఏలూరులో ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ప్రకటించాయి. ఈ మేరకు ఆయా ప్రజాసంఘాలు సంక్రాంతి సంబరాల కరపత్రాలు పవర్ పేట ఐద్వా కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఏలూరు కార్పొరేషన్ పరిధిలో 30 డివిజన్లో 50 కేంద్రాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

జీతాల కోసం నిరాహార దీక్ష

ప్రజాశక్తి - చాట్రాయి

తమకు చెల్లించాలని మండలంలోని చనుబండ గ్రామానికి చెందిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం కార్మికులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ప్రారంభించారు. ఈ దీక్షకు సిపిఎం, సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఎఐటియుసి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగు భాస్కరరావు, రాజు, హనుమాన్, నరసింహ, భాస్కర్, మురళి, పుల్లారావు, జనసేన చాట్రాయి మండల అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మొండ్రు సురేష్ పాల్గొన్నారు.

క్రీడా కోర్టు ప్రారంభం

ఉంగుటూరు :నారాయణపురంలో శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో హై, లాంగ్ జంప్ కోర్టును సర్పంచి అలకనంద గురువారం ప్రారంభించారు. ఎంతోమంది యువత, స్టూడెంట్స్ పోలీస్ శాఖలో భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఫిజికల్ ఈవెంట్స్‌లో లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం శాండ్ పిట్ లేకపోవడంతో విద్యార్థులు, యువత ఎదుర్కొనే ఇబ్బందులను సర్పంచి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సర్పంచి తన సొంత ఖర్చులు రూ.15 వేలతో ఇసుకతో ప్రాక్టీస్ కోసం కోర్టు నిర్మించారు.

రెవెన్యూ కార్యాలయం ఆధునికీకరణ

ప్రజాశక్తి - కైకలూరు రూరల్

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు రెవెన్యూ కార్యాలయాన్ని ఆధునీకరణ చేస్తున్నామని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కైకలూరు తహశీల్దార్ కార్యాలయం స్లాబ్ నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

చింతలపూడి :ప్రభుత్వాలు శ్రామిక మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా రిజిస్ట్రార్, ఆడిట్ ఆఫీసర్, బిసి కులాల జెఎసి ఛైర్మన్ లంక వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రాఘవపురంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పరిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు.

ఒటిఎస్ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - చాట్రాయి

చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఒటిఎస్ పట్టాలను ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒటిఎస్ పట్టాలను అవసరాల నిమిత్తం బ్యాంకులో పెట్టి రుణాలు పొందవచ్చని, ఆర్థిక ఇబ్బందులను తీర్చుకోవచ్చని చెప్పారు.

నూజివీడు సబ్ డివిజన్ పరిధి పెంపు

ప్రజాశక్తి - నూజివీడు

నూజివీడు పోలీస్ సబ్ డివిజన్ పరిధి మరింతగా పెరిగి సేవలు విస్తృతం కానున్నాయి. పెదపాడు, పెదవేగి, దెందులూరు పోలీస్‌స్టేషన్లు నూజివీడు పోలీసు సబ్ స్టేషన్ పరిధిలోకి రానున్నాయి. ఈ మేరకు ఉత్తర్వులు అందుకోవడంతో పెదపాడు, పెదవేగి, దెందులూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ఎస్ఐలు లక్ష్మణ్, వీర్రాజు, నాగబాబు నూజివీడులోని డిఎస్‌పి అశోక్‌కుమార్ గౌడ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

అభినందనీయులు పివి.సునీల్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

పివి.సునీల్‌కుమార్ అధ్యక్షతన, ఎయిమ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.రాంబాబు పర్యవేక్షణలో ఎస్ఐ, కానిస్టేబుల అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. స్థానిక ఎఎంసి వద్ద ఎయిమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎంఎల్ఎ ఎలిజా ట్యాబ్‌లు అందించారు.

యోహాన్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - ముసునూరు



యోహాన్‌ను అభినందిస్తున్న ముద్దరబోయిన

నూజివీడు నియోజకవర్గ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముసునూరు గ్రామానికి చెందిన నక్కా యోహాన్ నియమితులైనట్లు టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా యోహాన్‌ను టిడిపి తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘుబాబు, పార్టీ మండల నాయకులు పాకనాటి సీతారామ్, కోండేటి బాబి, గారపాటి నరసింహారావు, రెడ్డి కృష్ణ, తోట శ్రీనివాసరావు, నల్లిబోయిన రాంబాబు, చింతా రాంబాబు, గోగంకాసులు సన్మానించి అభినందించారు.

అటవీ భూములను పేదలకు పంచాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

అటవీ బంజరు భూములను ప్రభుత్వం పేదలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. స్థానిక గండిమెట్ట ఏరియాకు సమీపంలో ఉన్న అటవీ బంజరు భూములను శుక్రవారం సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని తెలిపారు.

ధాన్యం రైతులను ఆదుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

మాండూస్ తుపాను ప్రభావంతో పంటను అమ్ముకునేందుకు రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు డేగా ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు అనేక సమస్యలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పెట్రోల్ బంకులో తనిఖీలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పెట్రోల్ బంకుల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికల కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ కొండలరావు తెలిపారు. జీలుగుమిల్లిలో ఉన్న హెచ్‌పి పెట్రోలియం బంకులో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బంకులో ఉన్న ఆయిల్ శాంపిల్స్‌ను పరిశీలించారు. పెట్రోల్ కొలతలో వ్యత్యాసం లేవని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాటియాకులగూడేనికి చెందిన పి.సుమంత్ జీలుగుమిల్లి స్కూల్‌లో చదువుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం పాఠశాలకు వెళ్లేందుకు గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం ఎక్కి దిగాల్సిన చోట ఆపమనగా అతను వెళ్లిపోవడంతో సుమంత్ భయంతో జారి కింది పడి గాయాలపాలయ్యారు. అతడిని స్థానికులు జీలుగుమిల్లి పిహెచ్‌సికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

తెలంగాణ మద్యం పట్టివేత

నూజివీడు : మండలంలోని సుంకొల్లులో ఎస్ఇబి అధికారులు శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో కొణకళ్ల సీతమ్మను మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి 150 తెలంగాణ మద్యం సీసాలను, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఇబి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ టి.గోపాలకృష్ణ తెలిపారు.


పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్


పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఇందుకు డ్రైడే ఆచరించాలని జిల్లా ఇన్‌ఛార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ముల్లగిరి నాగేశ్వరావు అన్నారు. స్థానిక ఏలూరు శ్రీరామనగర్ పదో రోడ్డులో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ దిరిశలా వరప్రసాద్‌రావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. జిల్లా మలేరియా నివారణ అధికారి పిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ దోమల ద్వారా దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహనా కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ముదినేపల్లి : మడంలంలోని పెదపాలపర్రులో ముదినేపల్లి పిహెచ్‌సి పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కైకలూరు మలేరియా సబ్ యూనిట్‌అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పలు సూచనలు చేశారు.

పూర్ణచంద్రరావు మృతి తీరని లోటు



మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పూర్ణచంద్రరావు (ఫైల్)

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సిపిఎం సానుభూతిపరులు, గతంలో రైతు సంఘం నాయకులుగా పని చేసిన కాట్రగడ్డ పూర్ణచంద్రరావు (బాబూరావు)(78) మృతి తీరని లోటని సిపిఎం ఆగిరిపల్లి మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు అన్నారు. చిన్న ఆగిరిపల్లి గ్రామానికి చెందిన కాట్రగడ్డ పూర్ణచంద్రరావు(బాబూరావు) అనారోగ్యంతో శుక్రవారం ఆయన స్వగృహంలో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సిపిఎం ఆగిరిపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయన భౌతికకాయానికి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, జహంగీర్ బాషా, పాపారావు, సుభాని, నరేష్, శ్యామూల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నష్టపోయినవారికి పరిహారం : ఎన్‌హెచ్ డిఇ

ప్రజాశక్తి - మండవల్లి

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తామని ఎన్‌హెచ్ డిఇ సత్యనారాయణ తెలిపారు. మండవల్లిలో నిర్వహిస్తున్న విస్త రణ పనులను పరిశీలించడానికి శుక్రవారం వచ్చిన ఆయ నకు బాధితులు తమ గోడును విన్నవించుకున్నారు. గుత్తేదారు డు విస్తరణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, డబ్బులు అం దించకుండానే స్థలాలను డ్రెయినేజీ నిమిత్తం తవ్వేస్తున్నారని అడిగితే సమాధానం చెప్పకుండా దౌర్జన్యానికి దిగుతున్నారని బాధితులు వాపోయారు. ఇళ్ల స్థలాలు నష్టపోయిన వారికి నష్టప రిహారం అందించేలా కొలతలను సక్రమంగా నిర్వహిం చలేక పోతున్నారన్నారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసు కుంటానని తెలిపారు. అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కొన్ని ఇబ్బందులు సహజమని, పూర్తిస్థాయిలో పనులు నిర్వహించి త్వరితగతన ఇబ్బందులు తొలగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : ఎంపిపి

టి.నరసాపురం : జగనన్న కాలనీలో గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని ఎంపిపి దారబోయిన లక్ష్మి సూచిం చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపిపి అధ్యక్షతన శుక్రవారం నిర్వ హించారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన ఎఒ శ్రీనివా సరావు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయతీల్లో వైఎస్ఆర్ క్లినిక్, సచివాల యాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

సింగరాయపాలెంలో గ్రామసభ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని సింగరాయపాలెంలో శుక్రవారం ఎన్ఆర్ఇజిఎస్ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు చట్టంపై అవగాహన కల్పించారు. శనివారం ముదినేపల్లి పంచాయతీలో గ్రామసభ జరుగుతుందని డిఆర్‌పి వెంకటకొండయ్య తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎంఎల్ఎ మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. కనసానపల్లిలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

'ఎంపిటిసి రిజర్వేషన్‌పై విచారణ చేపట్టాలి'

జంగారెడ్డిగూడెం:మండలంలోని గురవాయిగూడెం పంచాయతీ పరిధిలో ఎంపిటిసి సభ్యుల రిజర్వేషన్లపై విచారణ జరపాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురవాయిగూడెం పంచాయతీ ఎంపిటిసి స్థానం బిసి రిజర్వేషన్‌కు కేటాయిస్తే ఒసి రెడ్డి సామాజిక తరగతికి చెందిన ఓ మహిళ బిసి సర్టిఫికెట్ తీసుకుని ఎంపిటిసిగా పోటీ చేసి గెలిచి పదవిలో కొనసాగుతోందని పేర్కొన్నారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో ఎంపిటిసి స్థానం కైవసం చేసుకున్నవారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తక్షణమే ఎంపిటిసి పదవి నుంచి ఆమెను తొలగించాలని, లేకపోతే స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ప్రజా సంఘాలను ఐక్యం చేసి ఆందోళన చేస్తామని తెలిపారు.

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయిగూడెం గ్రామంలో మమత ఆర్గనైజేషన్ సంస్థ ఆర్గనైజర్ కాకర్ల రాణి అధ్యక్షతన నెహ్రూ యువ కేంద్రం ద్వారా 25 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గంగాదేవి శుక్రవారం ప్రారంభించారు.

ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ పథకాలపై అవగాహన

జంగారెడ్డిగూడెం :ట్రాన్స్ జెండర్స్‌కు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వికలాంగుల పునరావాస కేంద్ర సంస్థ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాస్‌రెడ్డి సూచిం చారు. వికలాంగుల పునరావాస కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్‌కి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై డాంగేనగర్‌లో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ట్రాన్స్‌జెండర్లకు హెల్త్‌కా ర్డులు, రేషన్ కార్డులు, పెన్షన్లు కూడా వస్తాయని తెలిపారు.

జూదాలు వద్దు.. సాంప్రదాయ క్రీడలు ముద్దు

ప్రజాశక్తి - ఏలూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా చట్ట వ్యతిరేకమైన కోడిపందేలు, జూదం, గుండాట వంటి వాటిని పక్కన పెట్టి సాంప్రదాయ క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గణపవరం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.సన్యాసిరావు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

టి.నరసాపురం : సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందేలు, జూద క్రీడలు నిర్వహించినవారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

జీలుగుమిల్లి : మండలంలో కోడిపందేలు, గుండాట, జూద క్రీడల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ జి.ఎలీషా తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఎస్ఐ వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కోడిపందేల నియంత్రణపై శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు.

ఆగిరిపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా యువత కోడిపందేలు, పేకాట వంటి జూదాలకు పాల్పడకుండా సంప్రదాయ ఆటలపై దృష్టి సారించాలని ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్.చంటిబాబు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు ఆధ్వర్యంలో జూదాల నివారణకు కమిటీని ఏర్పాటు చేశారు.

ముసునూరు:స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ జి.రాణి, తహశీల్దార్ దాసరి సుధ, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎస్ఐ ఎం.కుటుంబరావు మాట్లాడారు.

బుట్టాయిగూడెం:మండలంలోని బుట్టాయగూడెంలో పోలవరం డిఎస్‌పి లతాకుమారి, బుట్టాయగూడెం ఎస్ఐ జయబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

జగన్ అసమర్థ ముఖ్యమంత్రి : టిడిపి

ప్రజాశక్తి - నూజివీడు

ప్రజలకు సుపరిపాలన, రక్షణ అందించలేని అసమర్థ ముఖ్యమంత్రి పదవిలో ఉండడం శోచనీయమని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న అప్రగటిత ఎమర్జెన్సీపై రాష్ట్రపతి దృష్టి సారించి రాష్ట్రంలోని పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నూజివీడు రూరల్ మండల అధ్యక్షులు ముసునూరు రాజా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యర్రంపల్లిలో 'ప్రత్యేక సేవా శిబిరం'

ప్రజాశక్తి - చింతలపూడి

పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆ గ్రామం అన్ని రకాలుగా ఆరోగ్యకరంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యర్రంపల్లిలో శుక్రవారం ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. గ్రామంలో వీధులను శుభ్రపరిచి, మురుగు ఉన్నచోట బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎవిఆర్ పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - చింతలపూడి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేసిన ఘనత వైసిపికే దక్కుతుందని చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. స్థానిక ఆర్ఆర్ కళ్యాణ మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

జీలుగుమిల్లి : అర్హులందరికీ పెన్షన్ మంజూరు చేస్తామని ఎంపిడిఒ కె.మంగతాయారు తెలిపారు. దర్భగూడెం గ్రామ సచివాలయంలో 31 మందికి నూతన పెన్షన్లు సర్పంచి సున్నం ఉషారాణితో కలిసి ఆమె పంపిణీ చేశారు.


ముదినేపల్లి : మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 286 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయయాన్నారు.

ఉంగుటూరు : ఉంగుటూరు కమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలో మొత్తం 388 మందికి మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు

దస్తావేజు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, వేల్పూరు గ్రామం, ప్రస్తుతం అత్తిలి మండలం, కె.సముద్రపుగట్టు గ్రామం కాపురస్తులు సరిపల్లి సరోజిని, W/o. అబ్బులు అను నేను తెలియజేయునది ఏమనగా, ది. 14-12-2022 సం॥ తేదీన నాకు చెందిన పొలం యొక్క దస్తావేజు ఒరిజినల్ దస్తావేజు నెం. 7473/2004 ఆఫ్ SRO, తణుకు జిరాక్స్ తీసుకొనుటకు అత్తిలి సెంటర్ నందు జిరాక్స్ తీసుకుని మరలా యింటికి వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో సదరు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. చుట్టుప్రక్కల వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇట్లు: సరిపల్లి సరోజిని
W/o. అబ్బులు, డో.నెం. 1-120
కె.సముద్రపు గట్టు, అత్తిలి మండలం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి, వైస్ ఎంపిపి, సర్పంచి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ముసునూరు : ప్రజాశక్తి క్యాలెండర్‌ను జెడ్‌పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజనాయన, సర్పంచి పేరం కృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న పత్రిక ప్రజాశక్తి అని అన్నారు.

పేరు మార్పు

నేను, కల్లి వెంకట నాగ శ్రీనివాస్, తండ్రి శీ రంగనాయకులు (లేటు), డి.నెం.6-4-9/ఎ పాతూరు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా నా భార్య **ఆధార్ కార్డు మరియు ఓటరు ఐడి** లో నా భార్య పేరు **కల్లి ఎస్.ఎ.వి.పి.పి దేవి** అని నమోదు చేయబడింది. కానీ నా పాస్‌పోర్ట్ **(A993910)**లో పొరపాటున నా భార్య పేరు **శ్రీ దేవి కల్లి** అని నమోదు చేయబడింది. దయచేసి నా భార్య అసలు పేరు **కల్లి ఎన్.ఎ.వి.పి.పి దేవి** అని గమనించండి.

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 564/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
Vs
Thonta Bhavani and Other ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట భవాని, S/o. సూర్యనారాయణ, హిందువు, స్త్రీ, 34 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల ఉష, D/o. గంగాధరరావు, హిందువు, స్త్రీ, 37 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 10-1-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Prl. Senior Civil Judge, Eluru, W.G.Dist.,
E.P. No. 19/2020 in O.S. No. 446/2017

Between:
Damsetti Gangadhar Rao ***...DHR/Plaintiff***
Vs
Ch.Suvarna Gangavani & 2 Others ***...JDR/Defendant***

పై నంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో కోర్టు వారు **ది. 20-01-20223 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** బహిరంగముగా వేలం వేయుదురు. కావలసినవారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

Schedule filed behalf of the DHR/Plaintiff

West Godavari Dist., Eluru SRO, Eluru Mandal, Eluru Municipal Corporation, Old 10/EP Ward, Now 4th Division, T.S. No. 16, Assignment No. 1075017338, D.No. 11-7-4, an extent 100 Sq.feet covered with RCC building with in the following boundaries.
EAST: Raja Street.
NORTH: Ghanta Venkateswara Rao house Site.
WEST: V.Pydaiah house Site.
SOUTH: Raja Street.
Value of the Property Rs. 15,10,000/- approximately
Ameena Value Rs. 25,00,000/-

Eluru
05-01-2023
T.S.SARMA, Advocate
Eluru, Cell: 9440183248

ప్రకటన
మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 50/2022
O.S. No. 60/2009

Between:
DHR/ వాది: విప్పర్తి ప్రభాకరరావు
AND
JDR's/ప్రతివాద్లు:
1) పీతల చిన నరసింహమూర్తి, S/o. నరసింహమూర్తి, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలము, తణుకు JCJ.
2) శోడగిరి భీముడు, S/o. పుల్లయ్య, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.

పై నెంబరు వారంటు గ్రంధము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు Rule 22 నోటీసులు పంపిననూ అమలు జరుగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తము ది. 27-1-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order)
SAMSON MERIPO
Advocate for DHR

వేలం ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P.No.29/2021 in O.S.No.115/2016

Between:
Sanati Ramesh ***...Decree Holder /వాది***
AND
Puli Dhana lakshmi
...Judgement Debtor /ప్రతివాది

పై నెంబరు గ్రంథములో డిక్రీ హోల్డర్, డిక్రీ బాకీ వసూలు నిమిత్తం, ఈ క్రింది ప్రతివాది ఉదహరించిన E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్థి JDR యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల స్థిరాస్తి అయి ఉన్నది. ఈ స్థిరాస్తిని కోర్టు వారు **ది. 23-01-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై ఉదహరించిన **కోర్టులో బహిరంగ వేలం వేయుదురు.** కాబట్టి యావన్మంది వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు

West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Jalipudi Gram Panchayat and Village, R.S.No. 294/1 an extent of Ac.0.63 cents or 0.255 Hectors of Zeroit wet land which is with in the follow- ing boundaries.
East: Canal leading from the land of Puli Nageswara Rao, ***South:*** The land of Gogu Veera bhadrayya, ***West:*** Land of Puli Srinivasa Rao, ***North:*** Irrigation Bode.
D.H.R. Value : Rs. 12,00,000/-
Amina Value: Rs. 6,00,000/-
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

T.JAGAN MOHAN,
Advocate, Eluru.
Cell:82475 33188

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 540/2019 in O.S.No. 119/2017

బిట్వీన్:
వలవల రామక్రిష్ణారావు **...పిటీషనరు /వాది**
అండ్
గుండా జయప్రకాష్ నాయుడు వగైరా
...రెస్పాండెంట్లు /ప్రతివాద్లు

19వ రెస్పాండెంటు:
యాతం వరలక్ష్మి, భర్త: చంద్రరావు, 45 సం॥లు, హిందు, స్త్రీ, వ్యాపారం, పి.పి.రోడ్డు, వీరవాసరం గ్రామం, వీరవాసరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, బి.ఎస్.సి.జె.కోర్టు.

పిటీషనరు / వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా మీకు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయటమైనది. కావున పై కోర్టు వారి ఎదుట **ది.31-01-2023 ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథంలో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
అడ్వకేట్, కాళ్ళ.
భీమవరం,
05-01-23.
సెల్: 98493 56865

మహారాజశ్రీ ఏలూరు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు
E.P. 15/2020 in O.S. 290/2017

Between:
నాగుబిల్లి వరలక్ష్మి ***...DHR***
AND
పరసా రాటాలు ***...JDR***

వేలం ప్రకటన

పై నెంబరు E.P. లో ఈదిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని **ది. 23-1-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై నెంబరు కోర్టులో వేలం వేయబడును. ఆసక్తి కలవారు పై కోర్టులో పై తేదీన ఉదయం 10.30 ని॥లకు ఆధారు కార్డు మరియు 1/4వంతు వేలం మొత్తంతో సహా హాజరు అయి పాల్గొనవచ్చును.

ఆస్తి వివరములు: ఏలూరు జిల్లా, ఏలూరు SRO, పెదవేగి మండలం, జగన్నాధపురం గ్రామములో R.S. No. 138/4 లో Ac. 1.69 సెంట్ల భూమికి హద్దులు.

Item No.1:
తూర్పు: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.
పడమర: లంకపల్లి వెంకట నారాయణ భూమి.
ఉత్తరం: లంకపల్లి రంగయ్య భూమి.
దక్షిణం: డొంక.

Item No.2:
తూర్పు: డొంక.
పడమర: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.
ఉత్తరం: లంకపల్లి వెంకటరమణ భూమి.
దక్షిణం: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.
DHR విలువ: రూ. 6,50,000/-
అమీనా విలువ: రూ. 12,00,000/-

Eluru
Dt.3-1-2023
B.V.APPA RAO
B.KUMAR
Advocates for DHR
Eluru

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 562/2022 మరియు
ఓ.ఎస్.నెం. 24/2017
ఐ.ఏ.నెం. 563/2022 మరియు
ఓ.ఎస్.నెం. 24/2017
ఐ.ఏ.నెం. 567/2022
ఐ.ఏ.నెం. 564/2022
ఐ.ఏ.నెం. 565/2022 మరియు
ఐ.ఏ.నెం. 656/2022
ఐ.ఏ.నెం. 361/2021

వాది: గూడూరి వెంకట లక్ష్మి
ప్రతివాదులు:
1) పాలా క్రిష్ణమూర్తి (డైడ్)
2) పాలా శ్రీనివాస్
3) పాలా లక్ష్మి సరోజిని
4) పెచ్చెట్టి సీతా రత్నం
5) బొక్కా తులసమ్మ
6) కుక్కల ఆది లక్ష్మి
(చనిపోయిన 1వ రెస్పాండెంటుకి ముఖ్య వారసులు 4 నుంచి 6 రెస్పాండెంట్స్ అయి ఉన్నారు)

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది /1వ రెస్పాండెంటు చనిపోయిన దర్మిలా 4 టు 6 ప్రతివాదులను ముఖ్య వారసులుగా చేర్చమని పిటీషను దాఖలు చేసిన మీదట శ్రీకోర్టు వారు 4వ రెస్పాండెంటు మరియు 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు పై నెంబరు దావాలో హాజరు నిమిత్తం నోటీసులు/ దావా సమన్లు పంపించిననూ మీరు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున కోర్టు వారు పై నెంబరు దావాలో 4వ, 5వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబరు దావా **ది. 18-01-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల నుండి హాజరు కాగలందులకు మరియు 4వ, 5వ ప్రతివాద్లు ఆక్షేపణలు తెల్పుకొనవలసిందిగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.** అట్లు 4వ, 5వ ప్రతివాదులు హాజరు కాని ఎడల వార్ల పరోక్షమందు ఈ దావా తీర్మానం కాబడగలదని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ: 18-01-2023

పి.నరశింహం,
అడ్వకేట్, భీమవరం-2
భీమవరం,
05-01-23.
సెల్: 98491 21863